
శిఖరాలు
MVS
PUBLICATIONS
మధుబాబు

# శశిబాల

*(సస్పెన్స్, మిస్టరీ థ్రిల్లర్)*

రచన

మధుబాబు

*© Author*

*© Madhu Baabu*

*This digital book is published by -*

*కినిగె డిజిటల్ టెక్నాలజీస్ ప్రయివేట్ లిమిటెడ్.*

సర్వ హక్కులూ రక్షింపబడ్డాయి.

*All rights reserved.*

*No part of this publication may be reproduced, stored in a retrieval system or transmitted in any form or by any means electronic, mechanical, photocopying, recording or otherwise, without the prior written permission of the author. Violators risk criminal prosecution, imprisonment and or severe penalties.*

# శశిబాల

పద్మపుర మధ్యభాగంలో ఆగింది అమ్మవారి రథం.

'శాంభవీ జయ, వనలక్ష్మీ జయ, మహాదేవీ విజయ' అన్న జయజయధ్వానాలు మిన్ను ముట్టాయి - ఒక్కసారిగా.

రథం దగ్గరిగా నిలబడి అమ్మవారి దివ్యమంగళమూర్తిని కనులారా చూడాలనే కుతూహలంతో, ఒకరి నొకరు తోసుకుంటూ, తొక్కిసలాడుకుంటున్నారు పద్మపుర పౌరులు.

ఆ సంరంభానికి దూరంగా నిలబడి వున్నది సుందరి. తొక్కిసలాట తగ్గుముఖం పడితే, దగ్గిరికిపోయి అమ్మవారి దర్శనం చేసుకుందామని ఆమె ఆలోచన.

పన్నెండు సంవత్సరాల కొకసారి జరిగే ఆ పద్మపురి జాతరలో రథచక్రాలను తాకి,అమ్మవారికి నమస్కరించిన యువతి అపురూపమైన భర్తను పొందగలుగుతుందట.

'అపురూపమైన వరుడు నాకు అవసరం లేదమ్మా! నేను కోరుకుంటున్న వాడు నాకు దక్కితే చాలు...' అనుకుంటూ చేతులెత్తి అమ్మవారికి నమస్కరించింది సుందరి.

"సుందరీ! నీకోసం మండపప్రాకారం దగ్గర కాచుకొని వున్నాడు సుధీర్..." ఆమెకు మాత్రమే వినిపించేటట్లు అన్నాడు, వెనుక నుంచి ఒక వ్యక్తి.

ఉలిక్కిపడి వెనుదిరిగి చూసింది సుందరి.

'సుధీర్ మండపప్రాకారం దగ్గిర వున్నాడు, 'మరోసారి చెప్పి జనంలో కలిసి పోయాడు ఆ వ్యక్తి.

అప్రయత్నంగా గగుర్పొడిచింది సుందరి శరీరం. కపోలాలు ఎర్రబడ్డాయి. గుండెలు వేగంగా కొట్టుకోవటం ప్రారంభించాయి.

'మండప ప్రాకారాలు యిప్పుడు నిర్మానుష్యంగా వుంటాయి. వద్దు వెళ్ళవద్దు...' అంటూ హెచ్చరించింది సుందరి అంతరాత్మ.

'ప్రేమించిన ప్రియుడు రమ్మనమని కబురు పెడితే, వెళ్ళి కౌగిలిలో వాలక ఏమిటే యీ తాత్సారం? నీకు అసలు బుద్ధి వున్నదా?' మందలించింది ఆమె అనురాగ హృదయం.

ఎటూ తేల్చుకోలేకపోయింది సుందరి... ఏం చేయాలో అర్థంకాక మధన పడసాగింది.

'కోరుకున్నవాడు దక్కితే చాలని యిప్పుడే గదే అమ్మ వారిని వేడుకున్నావ్! ఎదురుపడి పిలిచినప్పుడు వెళ్ళకుండా యిలా

బిడియపడితే. దక్కినవాడు కూడా చేజారి పోతాడు జాగ్రత్త!!' మరోసారి హెచ్చరించింది ఆమె హృదయం.

కలలో నడిచినట్లు అడుగులు వేస్తూ మండపం వైపు బయలుదేరింది సుందరి. కాని, మండవ ప్రాకారాలను సమీపించేసరికి దిగజారిపోయింది ఆమె ధైర్యం 'పెళ్లికాక ముందు యిలా వంటరిగా కలుసుకోవటం మంచిది కాదు... నలుగురికీ తెలిస్తే మీ కుటుంబం పరువు ప్రతిష్టలు నడివీధిలో నిలబడతాయి... తిరుగు, వెనక్కి తిరుగు...' కర్కశంగా అన్నది ఆమె అంతరాత్మ.

గిరుక్కున వెనుతిరిగింది సుందరి.

దారికి అడ్డంగా నిలబడి వెకిలిగా నవ్వుతున్న శరవణుడిని చూసి మ్రాన్పడి పోయింది.

"సుధీర్ కోసం వచ్చావా సుందరీ? పాపం నీ ఆశ నిరాశ అయింది. నువ్వు యీ శరవణుడితో తృప్తి చెందాల్సిందే!" ముందుకు అడుగువేస్తూ అన్నాడు శరవణుడు.

పిడుగు పాటులా వినవచ్చాయా మాటలు సుందరి కర్ణేంద్రియాలకు.

సుధీర్ పేరు చెప్పి తనను మోసగించాడు శరవణుడు. ప్రేమభిక్ష యాచించి ఎన్నో సార్లు భంగపడ్డాడు తనచేత. ఇప్పుడు అందుకు ప్రతీకారం చేయబోతున్నాడు!!

నిస్సహాయంగా చుట్టూ చూసింది సుందరి.

నిర్జన్యంగా వుందా ప్రదేశం... దూరం నుంచి వినవస్తున్న డప్పుల మోతలో తను అరిచి కేకలు వేసినా ఎవరికీ వినిపించదు.

"మర్యాదగా అడిగాను... కాదని కసిరికొట్టావ్... నీ చెలికత్తెల ముందు వెక్కిరించి హేళన చేశావ్. అందరినీ మించిన అందగత్తెననేగదా నీ గర్వం? నీ అందాల్ని జుర్రుకొని నీ బ్రతుకును నడి వీధికి ఎక్కిస్తాను..." ఇనుప గొలుసులు కొట్టుకుంటున్నట్లు వినవచ్చింది శరవణుడి కంఠం.

ఇనుపస్తంభం లాంటి అతని చెయ్యి సుందరి భుజం మీదపడింది.

కెవ్వున అరిచింది సుందరి. ఆ చేతిని విదిలించి కొట్టి పక్కకు పరుగు తీసింది.

పకపకా నవ్వాడు శరవణుడు.

పరుగు తీస్తున్న సుందరి ముందు దయ్యాల మాదిరి ప్రత్యక్షమైనారు, అతని స్నేహితులు పదిమంది.

"నువ్వు కేకలు పెట్టి ప్రయోజనం లేదు సుందరీ! నీ పరువాన్ని నలిపి నాశనం చేయకుండా ఒక్క అడుగు కూడా అవతలకు వెయ్యడీ శరవణుడు." అంటూ సుందరిని సమీపించాడు శరవణుడు.

పెనుగులాడింది సుందరి... పిడికిలితో పొడిచింది. గోళ్ళతో గీరింది - ఏం చేసినా, ఎన్ని విధాల ప్రయత్నించినా ఏమీ ప్రయోజనం లేకపోయింది.

గుడ్డ బొమ్మను ఎత్తినట్లు అవలీలగా ఎత్తి భుజంమీద వేసుకున్నాడామెను శరవణుడు.

"తల్లీ పద్మపుర మహంకాళీ!! కోరి పూజలు చేశాను... కోవెల చుట్టూ ప్రదక్షిణలు చేశాను... ఇదా అందుకు ప్రతిఫలం?" అమ్మవారిని తలచుకొని బావురుమన్నది సుందరి.

బిగ్గరగా నవ్వాడు శరవణుడు. "పద్మపుర మహంకాళే స్వయంగా వచ్చినా, ఇప్పుడు నిన్ను రక్షించలేదు సుందరీ... ఎందుకు కంఠశోష?" అంటూ కాలితో ప్రాకార ద్వారాలను మూసి పూపొదల మధ్యకు నడిచాడు.

అతని స్నేహితులు ప్రాకార ద్వారాల ముందు కాపలా నిలబడ్డారు.

దూరంగావున్న చెట్లతోపులో నిలబడి ఆ తతంగాన్నంతా చూసి గిర్రున వెనుతిరిగిన ఒక ఆకారాన్ని మాత్రం వారెవరూ గమనించలేదు.

## 2

"అన్నా! మనం కూడా రథం ముందు సాము చేద్దాం!"

అమ్మవారి రథం ముందు సాము గరిడీలు చేస్తున్న పద్మపుర యువకులను చూసి, పడుచుతనపు వుబలాటాన్ని అణుచుకోలేక అన్నాడు సమీర్.

ఆ మాటల్ని వినిపించుకోలేదు సుధీర్. అతని చూపు సాము గరిడీలమీద లేదు.

పక్కగ్రామపు కులపెద్ద కూతురు సుందరి జాతర చూడడానికి వచ్చింది.

ఆమెను వంటరిగా కలుసుకొని తీరాలి! ఎలా?

ఉన్నట్లుండి డప్పులమోత ఉచ్ఛస్థాయికి చేరుకున్నది. అందరి గుండెల్లో అదోరకమైన గుబుల్ని రేపుతున్నాయి ఆ వరుసలు.

ఆపైన ఆగలేక పోయాడు సమీర్. చేతిలోని బాణాకర్రను నేలకేసికొట్టి ముందుకు అడుగు వేశాడు.

అప్రయత్నంగా అతని దృష్టి రథం వెనుక భాగానికి మరలింది.

గుమికూడి వున్న జనాన్ని పక్కలకు నెడుతూ ఉరుకులు పరుగుల మీద వస్తున్నాడు హిరణ్యుడు.

"సమీర్! సుధీర్!!! ప్రాకారం దగ్గిరికి పదండి... మండప ప్రాకారం దగ్గిరికి!!!" డప్పుల మోతలను మించి వినవచ్చింది అతని కంఠం.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=985**

*   *   *

**Read other books of Mr. Madhubabu @**

**http://kinige.com/kbrowse.php?via=author&id=20**